అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 16 సెప్టెంబర్ 2023 పేజీలు : 04



# జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైంది

- ఇప్పుడు చంద్రబాబు అరెస్టు వరకు వెళ్లారు
- ఆయన పతనానికి ఆయనే నాంది పలికారు
- బాబుతోనే నేను కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాను ప్రతాప్‌రెడ్డి
- మొరిగే ప్రతి కుక్కకు సమాధానం చెబుతాం
- మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైందని అది ఇప్పుడు చంద్రబాబు అరెస్టు వరకు వెళ్లిందని ఇక ఆయన పతనాన్ని ఎవరు ఆపలేరని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాప్తాడు మండల రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్ వైఖరి మొదటి నుంచి ఇలానే ఉందని 16బ నెలల జైల్లో ఉన్నారని అందుకే చంద్రబాబును కూడా జైలుకు పంపారన్నారు. జైలు నుంచి బయటికి వచ్చాక జగన్ ఏదో ఊహించుకుని అధికారంలోకి వస్తానని భ్రమలు పడ్డారని కానీ ఆ తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజలు తనను ఓడించారన్న కక్షతో ఇప్పుడు వారిని అన్ని రకాలుగాఇబ్బందులుపెడుతున్నారన్నారు. దాదాపు మూడు వేలకిలోమీటర్లపాదయాత్ర చేయించారన్న మాట్లాడుతున్నారని ఇలా మొరిగే ప్రతి కుక్కకు సమాధానం చెప్పే రోజు వస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఎంతో మంది ఆవేదనతో చనిపోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కూడా వైసీపీ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. 74 ఏళ్ల చంద్రబాబును జైల్లో పెట్టడమే కాకుండా ఆయనకు అక్కడ తీవ్ర అసౌకర్యాలకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. సరైన సౌకర్యాలు కల్పించకుండా రాత్రివేళల్లో నిద్ర లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.మరోవైపు జైలు అధికారులను కూడా బదిలీచేయడం వంటి సంఘటనలు చూస్తే ఆయన భద్రతపై తమకు ఆందోళనగా ఉందని సునీత అన్నారు. పవన్ కళ్యాణ్ వెళ్లిన సమయంలో అక్కడ ఆయనపడుతున్న ఇబ్బందులు చూసి తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేస్తానని చెప్పడం అభినందనీయం అన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు సిద్ధాంతాలు ఒక్కటేనని, వారు కలిసి పని చేస్తే జగన్‌కు ఒక్క సీటు కూడా రావడం కష్టమని సునీత అభిప్రాయపడ్డారు. చంద్రబాబు జైలుకు వెళ్లారని ఎవరు ఆందోళన చెందవద్దని ఆయన త్వరలోనే బయటికి వస్తారని మన పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని సునీత అన్నారు.





కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు

కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టినటువంటి బాబుతోనే నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు ఇతర ముఖ్య నాయకులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే జనసేన, సిపిఐ, ఎంఆర్‌పిఎస్, న్యాయవాదులు, కులసంఘాల నాయకులు ఈ నిరసనకు మద్దతు పలికారు. క్రిస్టియన్ సోదరులు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరాసు ప్రతాప్ కసితోరాష్ట్రంలోరోడ్లన్నీ గుంతలమయంగా మార్చారన్నారు. నిద్రాహారాలు లేకుండా తిరిగానన్న ఆవేదనతో ప్రజలకు విద్యుత్ కోతలు ధరలు పెంపుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

**మొరిగే ప్రతి కుక్కకు భవిష్యత్తులో సమాధానం చెప్తాతం.. మాజీ మంత్రి పరిటాల సునీత :** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమం గా అరెస్టు చేయించిన తర్వాత కొంత మంది సంబరాలు చేసుకున్నారని ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు

# జగనన్న సురక్ష పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

గుత్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ.గౌతమిలు ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం పాత మున్సిపల్ కార్యాలయంలోని వార్డు సచివాలయంలో పోస్టర్లు విడుదల చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలు వైద్యం పొందడం అంశం పట్ల వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటా తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేయాలని వారు సూచించారు. ఇందులో గృహసారథులను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఒ రవీంద్ర, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబిదేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మెప్మా పిడి విజయలక్ష్మి, కమీషనర్ శ్రీనివాసులు, తహాశీల్దార్ మహబూబ్‌బాష, డాక్టర్లు దేవేంద్రనాయక్, విష్ణుమూర్తి, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్, ఎమ్మెల్యే పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

# సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

అధికారుల దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారయంత్రాంగం కృషి చేస్తుందని అర్జీదారులకు తప్పక న్యాయం చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. స్థానిక నిజామీ షాదీఖానాలో శుక్రవారం జిల్లా స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై అర్జీదారులు తమ వినతిపత్రాలను అందచేశారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్ వరలక్ష్మి, ఎంపిపి విశాలాక్షి, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు సంయుక్తంగా ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా వున్న ప్రభుత్వ మద్యంషాపును తొలగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందచేశారు. మద్యం దుకాణంవల్ల కాంప్లెక్స్‌లోవున్న షాపుల నిర్వాహణకు ఇబ్బంది నెలకొని వ్యాపారాలు జరగడంలేదన్నారు. ఫలితంగా మున్సిపాలిటీ ఆదాయానికి గండిపడుతోందని దీంతో మద్యం దుకాణం తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోరాలని వారు కోరారు. అదేవిధంగా 2009లో అనంతపురం రోడ్డులో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి నివేశన స్థలాలను నకిలీ పట్టాలతో కోర్టును ఆశ్రయించి పలువురు తమకు పట్టాలు లేకుండా చేస్తున్నారని తక్షణం తగు చర్యలు తీసుకోవాలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. గుత్తికోటను పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలని కోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయభాస్కర్‌చౌదరి వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచాలని, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని వైకాపా ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా పలువురు తమ సమస్యలపై అర్జీలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, గుంతకల్లు ఆర్డీఒ రవీంద్ర, హౌసింగ్ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, తహాశీల్దార్ మహబూబ్‌బాష, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, ఎఇ వెంకటేష్, ఆర్ఐ సందీప్, ఎస్‌డబ్ల్యుఒ రాధిక, ఆయా శాఖల అధికారులు, వార్డు, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఏపీసీ లేక...పాలన అస్తవ్యస్తం...!

**- రెండు నెలలుగా ఉద్యోగులకు జీతాలేవ్ -ఐదు నెలలుగా వాహనాలు బిల్లులు పెండింగ్ -కేజీబీవీలకు రెండు నెలలుగా ఆగిన డైట్ బిల్లులు - ఇదీ అనంతపురం జిల్లా సమగ్రశిక్షలోని పరిస్థితి -తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు**




సమగ్రశిక్ష కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

సమగ్రశిక్షకు ఏపీసీ లేక దాదాపు నెల రోజులుగా పాలన అస్తవ్యస్తంగా మారింది. ఉద్యోగులకు రెండు నెలల జీతాలు, కేజీబీవీలకు రెండు నెలల డైట్ బిల్లులు, వాహనాలకు ఐదు నెలల అద్దె పెండింగ్ పడ్డాయి. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకవడం లేదని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో కేజీబీవీ, ఏఎంవో, ప్లానింగ్, అలెస్కో, ఐఈడీ, సిఎంవో, ఈఈ విభాగాలతో పాటు డిపివో ఆఫీసులో దాదాపు 1500 మంది ఉద్యోగులు కాంట్రాక్టు, ఆప్కస్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రెగ్యులర్ ఏపీసీ తిలక్ విద్యాసాగర్ మాతృశాఖకు బదిలీ అయ్యారు. ఆ తర్వాత డీఈవో (ఎఫ్ఏసీ)గా వచ్చిన ఎం.సాయిరామ్‌కు సమగ్రశిక్ష ఏపీసీగా పూర్తి అదనపు బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు. ఆయనకు ఆగస్టు 18న సాయంత్రం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆసుపత్రిలో చేరి కొన్ని రోజులు చికిత్స పొంది ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో అదే నెల 25న డీఈవో ఆఫీసులో ఏడీగా పనిచేస్తున్న వి.నాగరాజుకు డీఈవో (ఎఫ్ఏసీ)గా బాధ్యతలను అప్పగిస్తూ ఆ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం డీఈవోగా కొనసాగుతున్నారు. కానీ సమగ్రశిక్ష ఏపీసీ బాధ్యతలు ఎవ్వరికి అప్పగించలేదు. ఈనెల 4న ఏస్పీడీ ఒక ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల్లో డీఈవోకు సమగ్రశిక్ష ఏపీసీ (ఎఫ్ఏసీ)గా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పైన పేర్కొన్నారు. కానీ కింద మాత్రం ఇన్‌ఛార్జ్ ఏపీసీ అని పేర్కొన్నారు. అందువలన డీఈవో ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ ఏపీసీగా మాత్రమే కొనసాగుతున్నారు. ఏపీసీగా కొత్తవారిని నియామించలేదు. కనీసం ఎవ్వరికి ఎఫ్ఏసీ బాధ్యతలు కూడా అప్పగించలేదు. దీంతో జిల్లాలో 31 కేజీబీవీలకు జూలై, ఆగస్టు రెండు నెలల డైట్ బిల్లులు పెండింగ్ పడ్డాయి. అలాగే వాహనాలకు ఐదు నెలలుగా అద్దె కూడా చెల్లించలేదు. అన్ని విభాగాల ఉద్యోగులకు జూలై, ఆగస్టు రెండు నెలల జీతాలు కూడా చెల్లించలేదు. దీంతో ఉద్యోగులు వారి కుటుంబ పోషణకోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా ఫైనాన్స్‌కు సంబంధించిన అన్ని రకాల ఫైల్స్ ఎక్కడి అక్కడే అగిపోయాయి. ఈ విషయం ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏపీసీగా కొత్తవారినైనా నియామించాలని, లేదా ఏవ్వరికైనా ఎఫ్ఏసీ బాధ్యతలు అయినా ఇవ్వాలని సమగ్రశిక్ష ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.



**ఉద్యోగులకు జీతాలు వెంటనే చెల్లించాలి : సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మెన్ కె.విజయ్ :** అనంతపురం జిల్లా సమగ్రశిక్షలోని అన్ని విభాగాల్లోని దాదాపు 1500 మంది ఉద్యోగులకు జూలై, ఆగస్టు రెండు నెలల జీతాలు నేటికి చెల్లించలేదు. జీతాలు చెల్లించకుంటే ఎలా బ్రతకాలో చెప్పండి. అధికారులు నిర్లక్ష్యం వీడి ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి. లేకుండా ఉద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.



**నేను ఇన్‌ఛార్జ్ మాత్రమే : సమగ్రశిక్ష ఇన్‌ఛార్జ్ ఏపీసీ వి.నాగరాజు :** సమగ్రశిక్ష ఇన్‌ఛార్జ్ ఏపీసీగా తనకు ఈనెల 4వ తేదీ బాధ్యతలు అప్పగించారు. ఎఫ్ఏసీ ఇవ్వలేదు. కేజీబీవీల డైట్ బిల్లులకు బడ్జెట్ వచ్చింది. వీటిని కలెక్టర్ ద్వారా చెల్లిస్తాము. ఉద్యోగుల జీతాలు, వాహనాల అద్దె చెల్లింపు సమస్యలను త్వరలోనే పరిష్కారం అవుతాయి.

# ఉద్యోగుల స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలి - డిఆర్ఓ గాయత్రిదేవి

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఉద్యోగుల స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని డిఆర్ఒ గాయత్రిదేవి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరే ట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం నిర్వహించిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగుల నుండి డిఆర్ఒ 35 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ఉద్యోగుల అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ వుంచరాదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ శ్రీధర్, ఐసిడిఎస్‌సి పిడి శ్రీదేవి, ఫిషరీష్ డిడి శాంతి, ఆర్ఐఒ వెంకటరమణనాయక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్ఒ గాయత్రిదేవి

# మావోయిస్టు మురువపల్లి రాజీ అరెస్ట్





అరెస్ట్ కాబడ్డ మావోయిస్టు నాయకురాలు మరువపల్లి రాజీ , విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మావోయిస్టు మరువపల్లి రాజీ అలియాస్ సరస్వతిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురువపల్లి రాజి(45) అలియాస్ సరస్వతి, అలియాస్ మాధవి, అలియాస్‌పల్లవి, అలియాస్ ప్రీతి, అలియాస్ సంగీత, అలియాస్ కమల) పేర్లతో మావోయిస్టు నాయకురాలుగా ఆమె చలామణిలో ఉందని, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వెస్టన్ గాడ్స్ స్పెషల్‌జోన్ కమిటీ ఇన్‌చార్జ్ అయినటువంటి సంజయ్ దీపక్‌రావు2007లో వివాహం చేసుకుందని, ఈమె భర్తను కూడా హైదరాబాద్‌లోని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి ఆ రాష్ట్ర డిజిపిసమక్షంలో హాజరుపరచినట్లు తెలియజేశారు.

1999లో సంవత్సరంలో మావోయిస్టుగా మారిందని, అప్పటి ఆర్‌వైఎఫ్ నాయకుడైన ఎస్ఎ రవూఫ్ బావ జాలానికి ఆమె ఆకర్షితురాలై మావోయిస్టులో చేరినట్లు తెలియజేశారు. ఈమె పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఆ పార్టీ స్పెషల్ జూన్ కమిటీ మెంబర్ స్థానంలో కొనసాగుతోందన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులు కలిపే ప్రాంతంలో తన కార్యకలాపాలు కొనసాగిస్తోందని, ఆర్‌వైఎఫ్ పార్టీ కార్యాలచరణలో భాగంగా దాడులకు వ్యూహం రచించడం, నిరుద్యోగ యువతను మావోయిస్టు పార్టీలోకి చేర్చుకోవడం, వారికి శిక్షణ ఇవ్వడం, బలవంతంగా ఫండ్స్ సమకూర్చడంలో ఈమె కార్యకలాపాలు కొనసాగిస్తోందన్నారు.

శుక్రవారం నాడు శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో పుట్టపర్తి డిఎస్‌పి ఆర్ వాసుదేవన్ ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, పుట్టపర్తి రూరల్ సిఐ రాగిరి రామయ్య, కొత్తచెరువు ఎస్ఐ కె.ఎం.లింగన్న, పోలీస్ సిబ్బంది మాయిస్టు పార్టీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ అయిన మరువపల్లి రాజిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆమె వద్ద నుండి 20 వేల నగదు, వివిధ భాషల్లోని విప్లవసాహిత్యం పుస్తకాలను స్వాధీనం చేసుకొని ఆమెపై 20 లక్షల రివార్డ్ ఉందని, ఆమెను అరెస్ట్ చేసి విచారణ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలియజేశారు.

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు చట్టవ్యతిరేకకార్యకలాపాలు విరమించి వారి కుటుంబ సభ్యుల ద్వాఅర లేదా గ్రామ పెద్దల ద్వారా స్వచ్ఛధంగా పోలీసులు ఎదుట లొంగిపోతే అటువంటి వారికి ప్రభుత్వం తరపున వచ్చే అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతందని ఎస్‌పి తెలియజేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొన్నేళ్ళుగా ఎటువంటి మావోయిస్టు కార్యకలాపాలు, కదలికలు లేని తరుణంలో శ్రీసత్యసాయి జిల్లా కదిరి ప్రాంతంలో ఇంతకాలం అజ్ఞాతంలో ఉంటున్న మావోయిస్టు రాజీ పోలీసులకు పట్టుబడడం, ఆమె వ్యవహారం బయట పడడం సంచలనాంశమైంది. కాగా అటు తెలంగాణలో, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న భార్య భర్తలు ఇరువురినీ తెలంగాణ పోలీసులు, ఆంధ్రపోలీసులు ఒకే సారి అరెస్ట్ చేయడం విశేషం.

# జీబీసీకు సాగు నీటిని మళ్లించుకున్న రైతులు..!

- నీరు ముందుకు పారకుండా హెచ్ఎల్సీ హెడ్ రెగ్యూలేటర్ షట్టర్లకు అడ్డుగా సిమెంటు బస్తాలు
- జీబీసీ షట్టర్లు పూర్తిగా ఎత్తి కాలువకు నీటి మట్టాన్ని పెంచుకున్న చివరి ఆయకట్టు రైతులు



హెచ్ఎల్సీ హెడ్ రెగ్యులేటర్ షట్టర్లవద్ద నీరు ముందుకు సాగకుండా సిమెంటు బస్తాలు, చెట్లు అడ్డువేస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గుంతకల్లు బ్రాంచి కెనాల్ (జీబీసీ)కు ఆయకట్టు రైతులు నీటి మట్టాన్ని పెంచుకున్నారు. ప్రస్తుతం తాగునీటి అవసరాలకు మాత్రమే అధికారులు కాలువకు నీటిని విడుదల చేస్తుండగా కాలువ కింద మిరప, పొద్దుతిరుగుడు తదితర పంటలు సాగు చేస్తున్న చివరి ఆయకట్టు గ్రామాలైన గడేకల్లు, డోనేకల్లు, కడదరబెంచి, ఎన్.తిమ్మాపురం గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం ఉదయం మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దకు చేరుకొని రాడ్లతో జీబీసీ షట్టర్లు ఎత్తి నీటిని కాలువకు మళ్లించుకున్నారు. అంతకు ముందు అక్కడి హెచ్ఎల్సీ హెడ్ రెగ్యులేటర్ షట్టర్ల వద్ద దాదాపు 200 బస్తాల గడ్డకట్టిన సిమెంటు బస్తాలు, చెట్ల అవశేషాలు అడ్డుగా వేసి నీరు ముందుకు వెళ్లకుండా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జీబీసీ చివరి ఆయకట్టు భూములకు చుక్కనీరు అందడంలేదని నీటి మట్టాన్ని పెంచాలని ఎన్నోమార్లు అధికారులకు విన్నవించినా స్పందన లేకపోవడంతో తాము షట్టర్లు ఎత్తి నీటిని మళ్లించుకోవాల్సి వచ్చిందన్నారు. వేలు, లక్షల రూపాయలు పెట్టుబడిపెట్టి మిరప తదితర పంటలు సాగు చేస్తున్నామని నీరులేక నేడు పంటలు ఎండిపోతున్నాయని ఇప్పుడు పంటలకు నీరందించకపోతే తీవ్ర నష్టపోతామన్నారు.



జీబీసీ షట్టర్లు ఎత్తి నీటి మట్టాన్ని పెంచుకొంటున్న రైతులు

03ATP15_03ATP15.qxd 15-09-2023 PM 10:51 Page 1



# స్ఫూర్తి ప్రధాతగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య - నగర మేయర్ మహ్మద్ వసీం






డీఈలు, ఏఈలను సన్మానిస్తున్న దృశ్యాలు

అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

స్ఫూర్తి ప్రధాతగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. ఇంజనీర్స్ డేను పురస్కరించుకుని నగర పాలక సంస్థలోని మేయర్ చాంబర్‌లో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మేయర్ వసీంతో పాటు డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య, చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎస్ఈ నాగ మోహన్‌తోపాటు డిఈలు, ఏఈలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్లు శేఖర్ బాబు, ఇషాక్, చంద్రమోహన్‌రెడ్డి, దుర్గాదేవి, కార్యదర్శి సంగం శ్రీని వాసులు, నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియులో వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

## - 14 సిమెన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసిన టిడిపి ప్రభుత్వం - వైసీపీ ప్రభుత్వానికి ఇవి కనపడవా
## - జెఎన్‌టియులో సిమెన్స్ ల్యాబ్‌లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి






సిమెన్స్ ల్యాబ్‌లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

జెఎన్‌టియు కళాశాలలో సిమెన్స్ ల్యాబ్‌లలో వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించారని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన టిడిపి నిజనిర్ధారణ కమిటీ సభ్యులతో కలిసి అనంతపురం జెఎన్‌టియు కళాశాలలోని సిమెన్స్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2017 నవంబర్‌లో జెఎన్‌టియు కళాశాలలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలతో ఇంజినీరింగ్, పిజి, డిగ్రీ, డిప్లమో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి 14 ల్యాబ్లను ఏర్పాటు చేశారన్నారు.

ఇందులో 2018, 19, 20 సంవత్సరాలలో జెఎన్టఇ యు పరిధిలోని ఐదు జిల్లాల విద్యార్థులకు దాదాపు 40 వేల మందికి శిక్షణ ఇచ్చా రన్నారు. ఇందులో శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగాలు సాధజం చారని, అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కూడా అప్పటి తెలుగుదేశం ప్రభు త్వం నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో కియా పరిశ్రమలో చేరడానికి విద్యార్థులకు వేల మందికి శిక్షణ అందించారని, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరికి, టెక్నాలజీకి నిదర్శనం అన్నారు. వైసీపీ ప్రభుత్వం అడ్డంగా వాదిస్తోందని, ఇందులో వేల మంది విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారన్నారు.

**విద్యార్థులకు కొనసాగుతున్న శిక్షణ :** సిమెన్స్ కేంద్రంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కొనసాగుతోందని, ఇప్పటికీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఇక్కడ ఉచితంగా శిక్షణ పొందుతున్నారన్నారు. రకరకాల ఊహాగానాలతో స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిదని, 74 సంవత్సరాల వయసు , 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబును ఈ రోజు అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు. పాలనాపరమైన నిర్ణయం తప్ప తన పాత్ర ఏదీ లేదని చంద్రబాబు అంటున్న ప్రభుత్వం విన కుండా నిర్లక్ష్యంగా ఆయనపై కక్ష కట్టిందన్నారు. డిజైన్ టెక్ ఎండి ఎవరికీ చిల్లిగవ్వ ఇవ్వలేదు. ఎటువంటి అవినీతి లేదు. కావాలంటే ఆధారాలైన ఇస్తామని పేర్కొంటున్నారని, ఎటువంటి అవినీతి లేకున్నా కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇందులో 14 ల్యాబ్‌లు ఉన్నాయని, దాదా పు 300 మంది దాకా కంప్యూటర్లు ఉంటే, కంప్యూటర్లను డీఫేం చేశారని, యా క్రిస్ ఇవ్వకుండా నైపుణ్యం నైపుణ్య శిక్షణ విద్యా ర్థులకు అందకుండా చేస్తున్నాం న్నారు. అప్పటి బడ్జెట్‌లో శాసనసభ ద్వారా ఆమోదించిన దానిని నిరుపయోగం చేయడం భావ్యమా ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో నిజనిర్ధారణ కమిటీ సభ్యులు టీడీపీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, గుర్రం నాగభూషణ, సుధాకర్‌యాదవ్, వన్నూర్, కూచి హరి, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, సరల, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# డిఎఫ్‌వో వివేక్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

## ఫారెస్టు ఆఫీసర్స్ యూనియన్ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న ఫారెస్టు ఆఫీసర్స్ యూనియన్ నాయకులు

అనంతపురం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

అన్నమయ్య జిల్లా డిఎఫ్‌వో వివేక్‌ను కొంత మంది దాడి చేసి గాయపరచడాన్ని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఎపి జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ అనంతపురం యూనిట్, డివిజన్ ఆఫీసు సిబ్బంది అనంతపురం సర్కిల్ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు హుసేనప్ప మాట్లాడుతూ సానిపాయ అటవీ రేంజ్ పరిధిలో కొంత మంది అటవీ భూ0మి కోసం అటవీ శాఖకు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. అయితే ఆర్ఒఎఫ్ఆర్ యాక్టు 2006 ప్రకారం ఎవరైతే 2005 సంవత్సరం డిసెంబరు 13వ తేదీ కంటే ముందు సదరు అటవీ భూమిని సాగు చేసుకుంటున్న భూమిని స్థానిక గిరిజనులు మాత్రమే అటవీ భూమి హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ దరఖాస్తును గ్రామసభ కమిటీ పరిశీలించి ఎవరైతే నిజంగా దరఖాస్తుదారులో పరిశీలించి సిఫార్సులను సబ్ డివిజన్ కమిటీకి పంపించడం జరుగుతుందన్నారు. డిస్టిక్ లెవెల్ కమిటీలో జిల్లా కలెక్టరు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా డిస్టిక్ ఫారెస్టు ఆఫీసర్లు ఉంటారని తెలిపారు. నిజమైన దరఖాస్తుదారులకు భూమి హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. సాని పా య రేంజ్‌లో దరఖాస్తు చేసుకున్నటువంటి వ్యక్తులు నిజమైన దరఖాస్తు లు దారులు కాదని, గుర్తిం చినటు వంటి డిస్టిక్ లెవెల్ కమిటీ, కలెక్టరు ఆధ్వర్యంలో ఆ దరఖాస్తుదారుల నుంచి అటవీ భూములను ఉంచితంగా ఇప్పి స్తామని ఇద్దరు బ్రోకర్లు కొంత నగదును వసూలు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తు దారుల నుంచి ఒత్తిడి ఎక్కువ అవ్వడంతో శంకర్ నాయక్, విశ్వనాథనాయక్‌లు బ్రోకర్లుగా, అన్నమయ్య కలెక్టరేట్లో మీటింగ్‌కు హాజరు అయినటువంటి డిఎఫ్‌వో వివేక్ మీద ఈ నెల 13వ తేదీన కొం తమంది మహిళలు దరఖాస్తుదారులతో దాడి చేయించి గాయపరిచారని అ న్నారు. సాక్ష్యాత్తు జిల్లా కలెక్టరేట్‌లోని ఒక జిల్లా స్థాయి అటవీ అధికారికి రక్షణ లేకపోతే కింది స్థాయి అటవీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఏ విధంగా ఉ ద్యోగ నిర్వహణ చేయాలని నాయకులు ప్రశ్నించారు. ఇలాంటి దాడులు మళ్లి జరగకుండా కఠిన శిక్షలు విధించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ హుసేనప్ప, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ రామ్‌సింగ్ శ్రీనివాసులు, ఏవో శానవాజ్, డివిజన్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభించడం దేశంలోనే చారిత్రాత్మకం

## - మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టరు ఆరేపల్లి శ్రీదేవి



మెడికల్ కళాశాల ప్రారంభోత్సవాన్ని తిలకిస్తున్న మెడికల్ కళాశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు

అనంతపురం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

ఒకే రోజు ఐదు మెడికల్ కళాశాలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం, మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులతో తరగతులు ప్రారంభం కావడం భారతదేశంలోనే చారిత్రాత్మక ఘట్టమని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టరు శ్రీదేవి తెలిపారు. ఈ సంవత్సరం 750 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు వైద్యవిద్య చదివే అవకాశం ఐదు కళాశాలలు ప్రారంభమైందని, వచ్చే సంత్సరం మరో ఐదు కళాశాలలను ప్రారంభించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. విజయనగరంలో స్వయంగా ముఖ్యమంత్రి మెడికల్ కళాశాలను ప్రారంభించగా నంద్యాల, మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరంలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులందరూ ముఖ్యమంత్రితో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్య కళాశాలలో కూడా దానికి సంబంధించిన ఏర్పాట్లను కలెక్టరు కార్యాలయం వారు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టరు శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్‌లు డాక్టరు కెవెల్ సుబ్రహ్మణ్యం, సహాచార్య డాక్టరు బి.ఆర్.శ్యాంప్రసాద్, వైద్యులు డాక్టరు వాల్మీకి శ్రీనివాసులు, డాక్టరు తెలుగు మధుసూదన్, ఆశాలత, సుమన, గోపీచంద్, బోనాలా సహజీర్, పునర్జీవన్ కుమార్, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టరు ఆదిరెడ్డి, పరదేశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకే అక్రమ అరెస్టు

## - రిలే దీక్షలలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి



సంఘీభావం తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకే అక్రమ అరెస్టులకు వైసీపీ ప్రభుత్వం పాల్పడుతోందని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొ న్నారు. శుక్రవారం బాబుకితోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. అనంతపు రంమాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, అం దుకే అక్రమ కేసులు బనాయిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబునాయుడు, మచ్చలేని మనిషిని, వైసీపీ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారన్నారు.

దీక్షకు ఎస్సీ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. సాయంత్రం మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి హాజరై నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో తాటిచెర్ల సర్పంచు బంగి మల్లేష్, ఆనంద్, రమేష్, అంజి, చెన్నకేశవులు, ఎనుమల రమేష్, చిన్న ఆంజి నేయు లు, జేసి శేఖర్, శీనునాయక్, ఆనందరావు, వెకటేష్; చిరోళ్ల రామాం జినేయ లు తదితరులు పాల్గొన్నారు.

**పలువురి సంఘీభావం :** బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు అర్బన్ టిడిపి శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. సీని యర్ నాయకులు గడ్డం సుబ్ర హ్మణ్యం, మాజీ డిప్యూయి మేయర్ గంపన్న, తలారి ఆదినారాయణ, మారుతి కుమార్‌గౌడ్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నటేష్‌చౌదరి, రాజా రావు, బొమ్మినేని శివ, పరంధామ, గొల్ల సుధాకర్‌నాయుడు, వంకదారు వెంకటకృష్ణ, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, కూచిహరి, పూల బాషా, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, స్వప్న, సంగా తేజశ్విని, జానకి, సరల, దలవాయి రమాదేవి, కృష్ణవేణి, మనమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పదాన్ని పెంపొందించుకోవాలి

## - జనసేనసార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్
## - ముస్లిం యువతి వివాహానికి నిత్యవసర సరుకులు అందజేసిన జనసైనికులు



ముస్లిం యువతి వివాహానికి నిత్యవసర సరుకులు అందజేస్తున్న జనసైనికులు

పామిడి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని జనసేనసార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్ పిలుపునిచ్చారు. నిరుపేదలను ఆదుకుంటూ సామాజికసేవకు నిదర్శనంగా నిలుస్తున్న జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను అదర్శంగా తీసుకున్న జనసైనియులు ఆపార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో జనసైనికులు శుక్రవారం పట్టణానికి చెందిన నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన యువతికి సాంప్రదాయ బద్ధంగా వివాహం జరిపిం చేందుకు సహాయ సహకారాలను అందిస్తూనే నిత్యవసర సరుకులను అందజే శారు. ఈసందర్భంగా మునగల అనీల్ కుమార్ మాట్లాడుతూ ఎంత సంపాది ంచాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత దేవునికి, సామా జిక సేవకు వినియోగిస్తే పుణ్యఫలం సిద్దించి మానవజన్మకు సార్థకం ఏర్పడుతుందని తద్వార దేవుని కృఫ మనపై ఉంటుందన్నారు. సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న పవన్‌కళ్యాణ్ సేవా కార్యక్ర మాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తుండటం అభినందనీయమని ఈక్రమంలో జనసేనపార్టీని స్థాపించి తెలుగు రాష్ట్రాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిం చామని ఈక్రమంలో ప్రభుత్వ నిర్లక్ష విధానాలను ప్రజలకు వివరిస్తూ వారి పక్షాన పోరాటం చేస్తామన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపు పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేయటమే మా లక్ష్యం అన్నారు. మేము అడిగిన వెంటనే స్పందించి మా కుమార్తె వివాహానికి అన్నివిధాల సహాయ సహకారాలను అందిస్తూ నిత్యవసర సరుకులను సైతం అందించి జనసైనికులకు పెళ్ళి కుమార్తె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈకార్యక్రమం లో జనసే నపార్టీ నియోజకవర్గ నాయకులు జి.కొట్టాల సూర్యనారాయణ, మండల కార్యదర్శి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు శరత్‌బాబు, నాయకులు విశ్వనాథ్, గురుప్రసాద్, సిద్ధ, సి.ధనుంజయ, శ్రీనివాసులు, సురేష్, పెళ్ళి కుమార్తె కుటుంబ సభ్యు లు షేక్‌సయ్యద్, చర్మాస్‌వళి, బాబా పక్రుద్దీన్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

## - ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు



.కంటిచూపు మందగించిన వారిని పరీక్షిస్తున్న డాక్టర్ మనీషా.

పామిడి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యమని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి లయన్స్‌క్లబ్ పామిడి వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయయుడు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ స్థానిక షాదీఖానాలో శుక్రవారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ కంటిచూపు బాగుంటేనే అందరూ వారి వారి పనులను విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమేనని అన్నారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తు న్నామని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు. అనం తరం శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ మనీషా కంటి చూపు మందగించిన 126 మందికి పరీక్షలను నిర్వహించి 61 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీ కృష్ణ, స్థానిక అద్యక్షురాలు డాక్టర్ శాంతి ప్రియ, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, కార్యదర్శి రఘువీర్ రావు, ప్రచార కార్య దర్శి రోషన్ జమీర్, కోశాధికారి షేక్షావళి, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్ డాక్టర్ మహబూబ్‌బాషా, డైరెక్టర్లు మునగల అనీల్‌కుమార్, శ్రీధర్, ఖాజావలి, ముండే షేక్షావలి, సుహాన్, సాయికిరణ్, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

## - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు



: దర్గాలో ప్రార్థనలు చేస్తున్న టీడీపీ నేతలు



నిరసన దీక్షలో మాట్లాడుతున్న దండు శ్రీనివాసులు

శింగనమల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేస్తే టీడీపీ శ్రేణులు భయపడతారనుకోవడం అవివేకమని, ఇలాంటి చర్యలు ఇప్పటికైనా మానుకోవాలని వైకాపా నేతలకు హితవు పలికారు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. శుక్రవారం బాబుకుతోడు నిరసన దీక్ష 3వ రోజు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని మసూద్‌వలి గాజీ దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ర్యాలీగా నిరసన దీక్షకు చేరుకుని దీక్ష కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టడం వల్ల ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర పాలనపై విసుగు చెందారని, నారాచంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటికి వచ్చి ప్రజల ఆశీస్సులు పొందుతారని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలతో రాష్ట్రంలో విజయదుందుబి మోగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు గంజినాగరాజు, టీడీపీ సీనియర్ నాయకులు మారుతినాయుడు, దాసరి గంగాధర్, సి.వెంకటేష్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, అబ్దుల్ జీలాన్, ఎం.ఆదినారాయణ, బండి పరుశు రామ్, బెస్త నారాయణస్వామి, కాయల సురేష్ యాదవ్, ప్రసాద్‌నా యక్, గ్రామ క మిటీ అధ్యక్షులు బండి వెంకటనా రాయణ, మసీదు వలీ, దేరంగుల శంకరయ్య, రంగస్వామి, మొండెం ఎరిస్వామి, రాజాబాబు, జడేజా, నల్లప్ప, నరసింహా, సుధాకర్ నాయుడు, జింకల వెంకటరమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో ఉదయం 10:00 గంటలకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, విచ్చేసి విశ్వేశ్వరయ్య చిత్ర పటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మాజీ అధ్యక్షులు ఎల్ఎం. మోహన్‌రెడ్డి, సిబ్బంది ఇంతియాజ్ అహ్మద్, జీఎం బాషా, శ్రీవిజయ, కావేరి పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలవద్దకే ఆరోగ్యసేవలు ఎంపీపీ సునీత



మాట్లడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైయిన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యవిధానంలో కొత్త మార్పులు తీసుకొచ్చారు ప్రజల వద్దకే ఆరోగ్యసేవలు అందించే ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వమని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని వడియంపేట గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగ హాజరైనారు. అనంతరం వారు మాట్లడుతు గ్రామ స్థాయిలోనే విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసి వైద్యసేవలు అంది చడం జరుగుతుందన్నారు. వాటితోపాటు ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటుచేసి గ్రామస్థాయిలోనే అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం వాలంటీర్లు, గృహసారతులు, ప్రజాప్రతినిధులు ఇంటి వద్దకు వెల్లి వారికి ఉన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం జరుగు తుందన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వైయస్సార్ విలేజ్ క్లీనిక్‌ద్వారా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈ నెల 30 నుండి వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత తోపాటు జెసిఎస్ మండల కన్వీనరు పసులూరు బయపరెడ్డి, వైస్ ఎంపీపీ రాంగోపాల్, మండల కన్వీనర్ అంకే నరేష్, వైసిపి నాయకులు అనంతవెంకటరెడ్డి, సుబ్బరాయుడు సతీష్, వాలంటీర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

## ఎన్‌క్యూఏఎస్ బృందం తనిఖీ



పిహెచ్‌సి ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎన్‌క్యూఏఎస్ బృందం

పామిడి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిదిలోని ఎద్దుల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం నేషనల్ క్వాలిటీ ఆసూరెన్స్ బృందం తనిఖీ చేసింది. ఎన్‌క్యూ ఏఎస్ డాక్టర్ ఆశాబక్సిత్, డాక్టర్ సుబ్రన్ జోతీరావు ఆదేశాల మేరకు వారి బృందం పిహెచ్‌సి, గ్రామస్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలు, నేషనల్ ప్రో గ్రామ్‌పై ఆరా తీస్తూ వాటికి సంబందించి రికార్డు లను పరిశీలించారు. పిహెచ్‌సిలో అందుతున్న సేవలపై సంతృప్తిని వ్యక్తం చేసిన బృందం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కుమార్‌ను అభినందిస్తూ మరింత మెరుగైన సేవలను అందించాలని ఆయనకు పలు సూచనలను అందజేశారు. అనంతరం పిహెచ్‌సి ఆవరణలో మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో డాక్టర అనీల్‌కుమార్, సూపర్‌వైజర్లు గ్రేసిలలిత, జయలక్ష్మి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనీల్‌రెడ్డి సోంత ఖర్చుతో పైప్‌లైన్ మరమ్మతు పనులు



ధ్వంసమైన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

పామిడి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొత్తపల్లిలో ధ్వంసమైన మంచినీటి పైప్‌లైన్‌కు వైసీపీ నేత ఎం.హెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి తన సోంత నిధుల ను వెచ్చించి మరమ్మత్తు పనులను చేయించారు. గత కొన్నిరోజులుగా పి.కొత్తపల్లి గ్రామానికి సరఫరా అ వుతున్న పైప్‌లైన్ ధ్వంసం అవ్వటం కారణంగా మంచినీటి సరఫరా నిలిచిపోయి గ్రామస్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న అదేగ్రామానికి చెందిన వైసీపీ నేత ఎం.హెచ్.అనీల్‌కుమార్‌రెడ్డి గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ జానకిరామిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ధ్వంసమైన పైప్‌లైన్‌కు మరమ మ్మత్తు పనులను చేయించి మంచినీటి సరఫరా సమస్యకు పరిష్కారం చూపించటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైకాపా ప్రభుత్వ పతనం ప్రారంభం

## టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు



శింగనమల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ కేంద్రంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న నిరసన దీక్షలో శుక్రవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కావాలనే టీడీపీ నేతలను అక్రమ కేసుల్లో బనా యించి అరెస్టు చేస్తోందని ఇప్పటికైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజు ల్లోప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, టీడీపీ, జనసేన పొత్తుతో విజయబాట ఎగురవేద్దామని ఆయన పేర్కొ న్నారు. ఇప్పటికైనా విలువలు లేనిరాజకీయాలు మానుకోవాలని, ఇటువంటి అరాచక పాలన ఎన్నిరోజులు కొనసాగి స్తారు అని ప్రశ్నించారు. 2024లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీని వాసులు, అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి దేగల కృష్ణ మూర్తి, టీడీపీ రాష్ట్ర నాయకులు గంజే నాగరాజు, బ్యాళ్ల నాగేంద్ర, సీని యర్ నాయకులు వెంకటేశం నాయుడు, గోరంట్ల మారుతినాయుడు, గంగా ధర, కుళ్లాయప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, కోయగూర పెద్దన్న, నరేంద్రకుమార్ యాదవ్, వడ్డే రామకృష్ణ, చిరంజీవి, ఓబయ్య, రమేష్, లోలూరు నారాయణస్వామి, ఎరిసా ్వమి, బాలరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రాచేపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి, అల్లప్ప, దేగల సూర్యనారాయణ, ఎర్రాగప్ప, సీపీఐ నేతలు నారా యణ స్వామి, చెన్నప్ప యాదవ్, మధుయాదవ్, పెరవలి సర్పంచు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి యోగేశ్వరి

శింగనమల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.జలాలపురం గ్రామంలో శుక్రవారం నూతనంగా మం జూరైన పింఛన్లను ఎంపిపి యోగేశ్వరి గ్రామ సచివాలయ కన్వీనర్ ఎం.శ్రీకాంత్‌రెడ్డి, వాలెంటీర్లు ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.


## NOTICE

Notice is hereby given that on behalf of my client M/s Myfra India Private Limited intends to purchase the property at Somaghatta Village and Panchayat, Chilamathur Mandal, R. D. Of Sri Sathya Sai & S.R.D. with Sy. No: 9-2B & 9-2B extent of 2.45 Acres each with total extent 4.90 Acres with Khata No. 1530 & 63 respectively

**East:** Land of Subbarayappa in Survey No. 9, **West:** Land Of P. Ramesh in Survey No. 9, **North:** Land of Golla Chinnappa. **South:** Land in Survey No. 8

All or any persons including any banks, financial institutions or any other party or person, having any valid and legal claim, right, title, demand or interest by virtue of any sale, gift, lease, tenancy, license, exchange, partition, mortgage, charge, lien, inheritance, succession, trust, maintenance, possession, easement, agreement, lis-pendence, stay order, attachment, decree, specific performance or otherwise or any other right of whatsoever nature are required/ called upon to convey their objection/s in writing at the address mentioned below, within (10) Ten days from issuance of this notice, along with all supporting documents relating to such claim, failing which it shall be presumed that there is /are no claim/s and such claim/s if any, shall be considered to be waived and abandoned in respect of the 'Scheduled Property'

**Sd/- C Rama Chandra Reddy (Advocate)**
D. No. 26-4-2065, Melapuram Cross, Hindupur-515201, Sri Sathya Sai District
Phone No.: 9948666425

## కదిరి పురపాలక సంఘం
## "ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం: 1120 to 1127/KDR/GNRL/GGMP/SAC/2023-24-E1, Dt: 15-09-2023
క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలువడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| GGMP Funds | 5 నెం. | రూ.85.44 లక్షలు |
| General Funds | 2 నెం. | రూ.3.35 లక్షలు |
| SAC Funds | 1 నెం. | రూ.27.00 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 16-09-2023 ఉ॥ 11.00 గం॥లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 30-09-2023 సా॥ 04.30 గం॥లకు
బిడ్ తెరిచే తేది : 30-09-2023 సా॥ 05.00 గం॥లకు
తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in "ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా : కమిషనరు, కదిరి పురపాలక సంఘం, ఫోన్ నెం : 08494 224091
Note: Any addendum / Corrigendum / Bid Clarifications / Time extension shall be issued on the website only. No separate press notification shall be issued.

సం /- కమిషనరు, కదిరి పురపాలక సంఘం

